# Kishan distributes toilet cleaning machines in Sec'bad govt schools

**DC CORRESPONDENT**
HYDERABAD, DEC. 10

Union tourism minister G. Kishan Reddy on Saturday distributed high-pressure toilet cleaning machines to representatives of state-run schools located in the Secunderabad parliamentary constituency, which he represents in Parliament, at the Government High School at Jamia Osmania, Vidyanagar.

The minister cleaned a couple of toilets and the surroundings himself with the new tools to demonstrate their use.

Kishan Reddy shared the pictures from the school on Twitter, and said that providing the toilet cleaning machines across government schools in Secunderabad would ensure cleanliness, hygiene and facilitate improved sanitation.

"Ever since my MLA days, it has been my endeavour to ensure access to clean water & sanitation in the govt schools," he wrote.

A video of the minister cleaning a toilet and the yard of the school has now gone viral on Twitter. Many netizens commented approvingly of the minister's action.



Union minister G. Kishan Reddy displays the use of a high-pressure toilet cleaning machine at a government school in Secunderabad on Saturday. — DC

Telangana Today

# Infra crucial for quality education, says Minister

STATE BUREAU
Hyderabad

Union Tourism Minister G Kishan Reddy said the availability of physical infrastructure was crucial for providing quality education.

Speaking after distributing high-pressure toilet cleaning machines at the Government High School, Jamia Osmania, Secunderabad, on Saturday, Kishan Reddy expressed concern over poor infrastructure in government schools and urged officials to take measures to improve it.

He said the only way to save government schools was to improve them. A school should motivate students to attend classes on their premises by providing basic amenities required as per norms, he said.

He said parents send their wards to private schools as they believe that these have better facilities and a high standard of education.

There was a need to change this mindset and convince parents to send their children to government schools, he said.

ఈనాడు
epaper.eenadu.net




జామై ఉస్మానియా ప్రభుత్వ పాఠశాలలోని శౌచాలయాన్ని శనివారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి శుభ్రం చేశారు. ఎన్‌టీపీసీ సహకారంతో పలు స్కూళ్లకు మరుగుదొడ్లను శుభ్రం చేసే యంత్రాలు పంపిణీ చేశారు.
– న్యూస్‌టుడే, ఉస్మానియా యూనివర్సిటీ

Date : 11/12/2022 EditionName : GREATER HYDERABAD PageNo :

సాక్షి

# ఎన్ఈపీలో శుభ్రతను చేరుస్తాం

**కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**



పాఠశాలలో మరుగుదొడ్డిని శుభ్రం చేస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**ఉస్మానియా యూనివర్సిటీ:** జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ–2020)లో శుభ్రత, మౌలిక వసతుల కల్పన అంశాలను కూడా చేరుస్తామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. శనివారం ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లోని జామై ఉస్మానియా ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లను శుభ్రపరిచే యంత్రాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్ఈపీ కోసం కోట్లాది రూపాయాలను వెచ్చిస్తున్నామని ఇందులో మరుగుదొడ్ల పరిశుభ్రతకు నిధుల కేటాయింపుపై శ్రద్ధచూపుతామని తెలిపారు. తగిన యంత్రాంగం లేక దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో మరుగుదొడ్లు అధ్వాన పరిస్థితుల్లో ఉన్నాయని, వాటిని శుభ్రపర్చడం సమస్యగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్కూళ్లలో మరుగుదొడ్ల శుభ్రత, మంచినీరు, కరెంట్ బిల్లుల చెల్లింపు ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఇబ్బందిగా మారిందన్నారు. పాఠశాలల్లో టీచర్ల నియామకంతో పాటు మరుగుదొడ్లను శుభ్రపరిచే (శానిటేషన్) సిబ్బందిని కూడా నియమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వంతో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థలు, పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు ముందుకు రావాలన్నారు. అనంతరం ఎన్‌టీపీసీ అందచేసిన 94 యంత్రాలను వివిధ పాఠశాలల ప్రధాన అధ్యాపకులకు అందచేశారు. త్వరలో మరో 150 యంత్రాలను పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మరుగుదొడ్డిని కిషన్‌రెడ్డి మిషన్‌తో శుభ్రపరిచారు.

సాక్షి

# మెరుగైన వసతుల కల్పనకు కృషి

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి కిషన్‌రెడ్డి

ఉస్మానియా యూనివర్సిటీ: సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో గల ప్రభుత్వ పాఠశాలలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించనున్నట్లు స్థానిక ఎంపీ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఓయూలోని జామై ఉస్మానియా ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలకు ఎన్‌టీపీసీ అందజేసిన టాయిలెట్ క్లీనింగ్ మిషన్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు అధికంగా చదివే ప్రభుత్వ పాఠశాలలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. తరగతి గదులు, ఫర్నిచర్, మరుగుదొడ్లు, కంప్యూటర్లు, డిజిటల్ క్లాసులు, ల్యాబ్‌లు ఇతర మౌలిక వస్తువులను అందజేయనున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలకు, హాస్టళ్లకు కరెంట్‌ను కట్ చేయవద్దని విద్యుత్ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఎంత కరెంట్ బిల్లు వచ్చినా ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గౌతంరావు, మహంకాళి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, తార్నక డివిజన్ అధ్యక్షుడు రామువర్మ, ఎన్‌టీపీసీ అధికారి లింకన్, జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి, శ్యాంసుందర్‌గౌడ్, సుకుమార్‌రెడ్డి, చిరంజీవి, రాజశేఖర్, పాఠశాల హెచ్‌ఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

Date: 11/12/2022, Edition: Hyderabad (Hyderabad), Page: 11
Source : https://epaper.sakshi.com/

I will work hard for providing better amenities : Union Minister Kishan Reddy

ABN
ఆంధ్రజ్యోతి



# టాయిలెట్లు శుభ్రం చేసిన కిషన్ రెడ్డి

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లను శుభ్రం చేసేందుకు నడుం బిగించారు. ఏబీవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు హై ప్రెషర్ టాయిలెట్ క్లీనింగ్ యంత్రాల పంపిణీ శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న కిషన్‌రెడ్డి.. క్లీనింగ్ యంత్రం సాయంతో మరుగుదొడ్లను వాటిని ఆసాంతం కడిగేశారు.


Date: 11/12/2022, Edition: Hyderabad, Page: 2
Source : https://epaper.andhrajyothy.com

ఆంధ్రప్రభ

# టాయిలెట్స్ కడిగిన కిషన్‌రెడ్డి

- పాఠశాలలు శుభ్రంగా ఉంచుకోవాలి
- చదువుతోపాటు ఆరోగ్యంపై దృష్టిపెట్టాలి
- విద్యార్థులకు కేంద్ర మంత్రి సూచన

2 లో



Date: 11/12/2022, Edition: Hyderabad , Page: 1
Source : https://epaper.prabhanews.com/

# టాయిలెట్స్ కడిగిన కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** పేద, మధ్య తరగతి పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలను మరింత పటిష్టం చేయాలని, పాఠశాల్లలోని టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉండాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సూచించారు. ఏబీవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్‌టీపీసీ సహకారంతో సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని ఉస్మానియా యూనివర్సిటీ ప్రభుత్వ పాఠశాలలో హై ప్రెషర్ టాయిలెట్ క్లీనింగ్ మిషన్స్‌ను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టాయిలెట్స్‌ను మంత్రి పరిశీలించి వాటిని శుభ్రం చేశారు. ఈ సంర్భంగా ఆయన మాట్లాడుతూ టాయిలెట్స్ శుభ్రంగా లేనట్లయితే దాని ప్రభావం విద్యార్థుల ఆరోగ్యంపై, చదువుపై క హాడా పడుతుందన్నారు. దాంతో వాటిని శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులపై కహాడా ఉందని ఆయన గుర్తు చేశారు. వసతి గృహాల్లో మరుగుదొడ్ల శుభ్రత కోసం ప్రభుత్వాలు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి రోహిణి, బీజేపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

Date: 11/12/2022, Edition: Hyderabad , Page: 2
Source : https://epaper.prabhanews.com/



టాయిలెట్‌ను క్లీన్ చేస్తున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

# స్కూల్ టాయిలెట్ల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- 100 ప్రభుత్వ స్కూళ్లకు టాయిలెట్ క్లీనింగ్ మెషీన్ల పంపిణీ

**సికింద్రాబాద్, వెలుగు:** ప్రభుత్వ స్కూళ్లలో శానిటేషన్ నిర్వహణ సరిగా ఉండాలని, అప్పుడే పిల్లలు ఆరోగ్యంగా చదువుకోగలరని, పేదలకు ప్రభుత్వ బడులపై విశ్వాసం పెరుగుతుందని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. నూతన విద్యా విధానంలో భాగంగా ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. అటల్ బిహారి వాజ్ పేయీ (ఏబీవీ) ఫౌండేషన్ ఆధ్వర్యంలో జామై ఉస్మానియా ప్రభుత్వ స్కూల్లో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కిషన్‌రెడ్డి చీఫ్ గెస్ట్‌గా హాజరయ్యారు. సికింద్రాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని 100 ప్రభుత్వ స్కూళ్లకు టాయిలెట్ క్లీనింగ్ మెషీన్లను పంపిణీ చేశారు. అనంతరం ఓ మెషీన్‌తో ఆయనే స్వయంగా స్కూల్‌లోని టాయిలెట్లను క్లీన్ చేశారు. అదే బడిలో రూ. 21 లక్షలతో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూమ్, లాబొరేటరీని ప్రారంభించి స్టూడెంట్లతో ముచ్చటించారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ, రాజకీయాలకు అతీతంగా తల్లిదండ్రుల కమిటీలు, దాతలు స్కూళ్ల పరిశుభ్రతలో భాగ



స్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. టాయిలెట్ల నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉండొద్దని సూచించారు. వచ్చే నెలలో సికింద్రాబాద్ ఎంపీ సెగ్మెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ స్కూళ్లకు మెషీన్లు అందజేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీఈవో రోహిణి, ఏబీవీ ఫౌండేషన్ ప్రతినిధులు, స్కూళ్ల హెచ్ఎంలు, టీచర్లు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధికి సహకరించాలి

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



మాట్లాడుతన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**దిశ, సికింద్రాబాద్ :** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీలోని జామై ఉస్మానియా ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఏబీవీ ఫౌండేషన్, ఎస్బీపీసీ సహకారంతో ఏర్పాటు చేసిన హైప్రెషర్ టాయిలెట్ క్లీనింగ్ మిషన్‌లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో మరుగు దొడ్లు శుభ్రంగా లేకపోవడంతో చిన్నారులు, టీచర్లు ఇబ్బందులు పడుతున్నారని, దీనిపై ప్రభుత్వాలు దృష్టి సారించాలన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు క్లీనింగ్ మిషన్‌లను పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. మరుగుదొడ్లు శుభ్రం చేసేందుకు ఉద్యోగిని ఏర్పాటు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పాఠశాలలోని మరుగుదొడ్లను ఆయనే స్వయంగా క్లీనింగ్ మిషన్‌తో శుభ్రం చేసి చూపించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి, బీజేపీ నాయకులు శ్యామ్ సుందర్, మేకల సారంగపాణి, వేణు యాదవ్, వీరన్న, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

దిశ Sun, 11 December 2022
https://epaper.dishadaily.com/c/71108310

Cooperation should be extended for the development of schools: Union minister Kishan Reddy



# Kishan Reddy distributes high pressure toilet cleaning machines to all the government schools in Secunderabad

*(Cont. from Pg 1)* Toilet Cleaning Machines were distributed with the support of ABV Foundation and sponsored by NTPC Hyderabad under Corporate Social Responsibility.



# Kishan Reddy distributes high pressure toilet cleaning machines to all the government schools in Secunderabad

**(Capital Information)**

**Hyderabad**, Dec 10 : Minister of Culture, Tourism and DoNER, G Kishan Reddy garu promised to distributed high pressure toilet cleaning machines to all the government schools in Secunderabad parliamentary constituency. On 10th December 2022 at Goverment High School Jamia Osmania, he distributed the first 100 high pressure toilet cleaning machines to the government schools. The High Pressure *(Cont. on Pg 2)*

# Union Minister Shri G Kishan Reddy distributes high pressure toilet cleaning machines



DECCAN NEWS SERVICE
HYDERABAD

Honourable Minister of Culture, Tourism and DoNER, Shri G Kishan Reddy garu promised to distributed high pressure toilet cleaning machines to all the government schools in Secunderabad parliamentary constituency. On 10th December 2022 at Goverment High School Jamia Osmania, he distributed the first 100 high pressure toilet cleaning machines to the government schools. The High Pressure Toilet Cleaning Machines were distributed with the support of ABV Foundation and sponsored by NTPC Hyderabad under Corporate Social Responsibility.

# Union Minister Shri G Kishan Reddy distributes high pressure toilet cleaning machines to all the government schools in Secunderabad"





10th Dec,2022""Honourable Minister of Culture, Tourism and DoNER, Shri G Kishan Reddy garu promised to distributed high pressure toilet cleaning machines to all the government schools in Secunderabad parliamentary constituency. On 10th December 2022 at Goverment High School Jamia Osmania, he distributed the first 100 high pressure toilet cleaning machines to the government schools. The High Pressure Toilet Cleaning Machines were distributed with the support of ABV Foundation and sponsored by NTPC Hyderabad under Corporate Social Responsibility.

To take advantage of open inter education:"

# UNION MINISTER SHRI G KISHAN REDDYDISTRIBUTES HIGH PRESSURE TOILET CLEANING MACHINES TO ALL THE GOVERNMENT SCHOOLS IN SECUNDERABAD



Honourable Minister of Culture, Tourism and DoNER, Shri G Kishan Reddy garu promised to distributed high pressure toilet cleaning machines to all the government schools in Secunderabad parliamentary constituency. On 10th December 2022 at Goverment High School Jamia Osmania, he distributed the first 100 high pressure toilet cleaning machines to the government schools. The High Pressure Toilet Cleaning Machines were distributed with the support of ABV Foundation and sponsored by NTPC Hyderabad under Corporate Social Responsibility.

**(PIB)**

# నూతన విద్య విధానంలో భాగంగా విద్యా వ్యవస్థ బలోపేతానికి చర్యలు

- కేంద్ర సాంస్కృతిక మంత్రి .కిషన్ రెడ్డి పిలుపు
- 250 ప్రభుత్వ పాఠశాలలకు టాయ్ లెట్ క్లీనింగ్ మెషిన్ లు పంపిణీ
- ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కు ప్రాధాన్యం





హైదరాబాద్ : నూతన విద్యా విధానంలో భాగంగా ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక వసతులు అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. శనివారం బాగ్లి ఆ స్వామియా ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొనడంతో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని 250 ప్రభుత్వ పాఠశాలలకు టాయిలెట్ క్లీనింగ్ మెషిన్ లను ఆయన పంపిణీ చేశారు. అనంతరం రూ.21 లక్షల తో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతి గది, లాబొరేటరీని ప్రారంభించారు. పంపిణీ చేసిన క్లీనింగ్ మెషిన్ పనితీరును పరిశీలించిన మంత్రి కిషన్ రెడ్డి తానే స్వయంగా పాఠశాల టాయ్ లెట్ లను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా సమాజం, తల్లిదండ్రుల కమిటీలు పాఠశాలల పరిశుభ్రతలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. విద్యా సంస్థలు నిర్మాణం తర్వాత నిర్వహణ సమస్య పరిష్కారం చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన పేద విద్యార్థుల చదువు కోసం ప్రభుత్వ విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయాలి అని పిలుపు ఇచ్చారు. పాఠశాలల్లో టాయ్ లెట్ క్లీనింగ్ సమస్య వేధిస్తోంది అని చెప్పారు. ఆ సమస్య పరిష్కారం కోసం ఈ మెషిన్ లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలకు 3000 బల్లలు, అదనపు తరగతి గదులు నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక వసతుల ఏర్పాటుతోపాటు, పరిశుభ్రత కోసం ఒక శాశ్వత వ్యవస్థ ఏర్పాటు చేసేలా కేంద్ర, రాష్ట్ర విద్యా శాఖలతో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తాం అన్నారు. సామాజిక అభివృద్ధిలో భాగంగా నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు ప్రస్తుతం 100 క్లీనింగ్ మెషిన్ లు పంపిణీ చేశామని, త్వరలో మరో 150 మెషిన్లు పంపిణీ చేయనున్నట్లు ఎన్టీపీసీ మేనేజర్ విజయన్ కుమార్ తెలిపారు. హైదరాబాద్ జిల్లా విద్యాధికారి రోహిణి, ఎవిడి ఫౌండేషన్ ప్రతినిధులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం మంత్రి కిషన్ రెడ్డి పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు.





# నూతన విద్య విధానంలో భాగంగా

# విద్యా వ్యవస్థ బలోపేతానికి చర్యలు

**కేంద్ర సాంస్కృతిక మంత్రి జి.కిషన్ రెడ్డి పిలుపు**

**250 ప్రభుత్వ పాఠశాలలకు టాయ్ లెట్ క్లీనింగ్ మెషిన్ లు పంపిణీ**

**ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కు ప్రాధాన్యం**

విజయక్రాంతి న్యూస్ హైదరాబాద్ డిసెంబర్ 18: నూతన విద్యా విధానంలో భాగంగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. శనివారం బాగ్ అంబర్‌పేట ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని 250 ప్రభుత్వ పాఠశాలలకు టాయ్ లెట్ క్లీనింగ్ మెషిన్ లను ఆయన పంపిణీ చేశారు. అనంతరం రూ.21 లక్షల తో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతి గది, ల్యాబ్‌లను ప్రారంభించారు. పంపిణీ చేసిన క్లీనింగ్ మెషిన్ పనితీరును పరిశీలించిన మంత్రి కిషన్ రెడ్డి తానే స్వయంగా పాఠశాల టాయ్ లెట్ లను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా సమాజం, తల్లిదండ్రుల కమిటీలు పాఠశాలల పరిశుభ్రతలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. విద్యా సంస్థలు నిర్మాణం తర్వాత నిర్వహణ సమస్య పరిష్కారం చేయలేకపోతున్నామని ఆయన వ్యక్తం చేసిన ఆయన పేద విద్యార్థుల చదువు కోసం ప్రభుత్వ విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయాలి అని పిలుపు ఇచ్చారు. పాఠశాలల్లో టాయ్ లెట్ క్లీనింగ్ సమస్య వేధిస్తుంది అని చెప్పారు. ఆ సమస్య పరిష్కారం కోసం ఈ మెషిన్ లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలకు 3000 బల్లలు, అదనపు తరగతి గదుల నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతుల ఏర్పాటుతోపాటు, పరిశుభ్రత కోసం ఒక శాశ్వత వ్యవస్థ ఏర్పాటు చేసేలా కేంద్ర, రాష్ట్ర విద్యా శాఖలతో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తాం అన్నారు.

సామాజిక బాధ్యతలో భాగంగా నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (NTPC) ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు ప్రస్తుతం 100 క్లీనింగ్ మెషిన్ లు పంపిణీ చేశామని, త్వరలో మరో 150 మెషిన్లు పంపిణీ చేయనున్నట్లు ఎన్టీపీసీ మేనేజర్ రింకర్ మాథుర్ తెలిపారు. హైదరాబాద్ జిల్లా విద్యాధికారి రోహిణి, ఎపిసి ఫౌండేషన్ ప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం మంత్రి కిషన్ రెడ్డి పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు.

# విద్యా వ్యవస్థ బలోపేతానికి చర్యలు

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పిలుపు



(హైదరాబాద్, తూఫాన్)

హైదరాబాద్ : నూతన విద్యా విధానంలో భాగంగా ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక వసతులు అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్టు కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. శనివారం జామై ఉస్మానియా ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొనడంతో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని 250 ప్రభుత్వ పాఠశాలలకు టాయిలెట్ క్లీనింగ్ మెషిన్ లను ఆయన పంపిణీ చేశారు. అనంతరం రూ.21 లక్షల తో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతి గది, లాబొరేటరీని ప్రారంభించారు. పంపిణీ చేసిన క్లీనింగ్ మెషిన్ పనితీరును పరిశీలించిన మంత్రి కిషన్ రెడ్డి తానే స్వయంగా పాఠశాల టాయిలెట్ లను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా సమాజం, తల్లిదండ్రులు కమిటీలు పాఠశాలల పరిశుభ్రతలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. విద్యా సంస్థలు నిర్మాణం తర్వాత నిర్వహణ సమస్య పరిష్కారం చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన పేద విద్యార్థుల చదువు కోసం ప్రభుత్వ విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయాలి అని పిలుపు ఇచ్చారు. పాఠశాలల్లో టాయిలెట్ క్లీనింగ్ సమస్య వేధిస్తోంది అని చెప్పారు. ఈ సమస్య పరిష్కారం కోసం ఈ మెషిన్ లు పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలకు 3000 బల్లలు, అదనపు తరగతి గదులు నిర్మాణానికి కృషి చేస్తున్నట్టు వెల్లడించారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక వసతుల ఏర్పాటుతోపాటు, పరిశుభ్రత కోసం ఒక శాశ్వత వ్యవస్థ ఏర్పాటు చేసేలా కేంద్ర, రాష్ట్ర విద్యా శాఖలతో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తాం అన్నారు. సామాజిక అభివృద్ధిలో భాగంగా నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు ప్రస్తుతం 100 క్లీనింగ్ మెషిన్ లు పంపిణీ చేశామని, త్వరలో మరో 150 మెషిన్లు పంపిణీ చేయనున్నట్టు ఎన్టీపీసీ మేనేజర్ లింకన్ మాదాను తెలిపారు. హైదరాబాద్ జిల్లా విద్యాధికారి రోహిణి, ఎబివి ఫౌండేషన్ ప్రతినిధులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం మంత్రి కిషన్ రెడ్డి పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు.

విశాల తెలంగాణ

# నూతన విద్య విధానంలో భాగంగా విద్యా వ్యవస్థ బలోపేతానికి చర్యలు



విశాల తెలంగాణ- హైదరాబాద్ (డిసెంబర్ 10): నూతన విద్యా విధానంలో భాగంగా ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక వసతులు అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. శనివారం జామై ఉస్మానియా ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొనడంతో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని 250 ప్రభుత్వ పాఠశాలలకు టాయ్ లెట్ క్లీనింగ్ మెషిన్ లని ఆయన పంపిణీ చేశారు. అనంతరం రూ.21 లక్షల తో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతి గది, లాబోరేటరీని ప్రారంభించారు. పంపిణీ చేసిన క్లీనింగ్ మెషిన్ పనితీరును పరిశీలించిన మంత్రి కిషన్ రెడ్డి తనే స్వయంగా పాఠశాల టాయ్ లెట్ లను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా సమాజం, తల్లితండ్రుల కమిటీలు పాఠశాలల పరిశుభ్రతలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. విద్యా సంస్థలు నిర్మాణం తర్వాత నిర్వహణ సమస్య పరిష్కారం చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన పేద విద్యార్థుల చదువు కోసం ప్రభుత్వ విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయాలి అని పిలుపు ఇచ్చారు. పాఠశాలల్లో టాయ్ లెట్ క్లీనింగ్ సమస్య వేధిస్తోంది అని చెప్పారు. ఆ సమస్య పరిష్కారం కోసం ఈ మెషిన్ లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలకు 3000 బల్లలు, అదనపు తరగతి గదులు నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక వసతుల ఏర్పాటుతోపాటు, పరిశుభ్రత కోసం ఒక శాశ్వత వ్యవస్థ ఏర్పాటు చేసేలా కేంద్ర, రాష్ట్ర విద్యా శాఖలతో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తాం అన్నారు. సామాజిక అభివృద్ధిలో బాగంగా నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (%పీజాజ%) ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు ప్రస్తుతం 100 క్లీనింగ్ మెషిన్ లు పంపిణీ చేశామని, త్వరలో మరో 150 మెషీన్లు పంపిణీ చేయనున్నట్లు ఎన్టీపీసీ మేనేజర్ లింకన్ మాదాసు తెలిపారు. హైదరాబాద్ జిల్లా విద్యాధికారి రోహిణి, ఎబివి ఫౌండేషన్ ప్రతినిధులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం మంత్రి కిషన్ రెడ్డి పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు.